


# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 11-11-2025 | పేజీలు : 5





## మైనార్టీలకు ప్రభుత్వమిచ్చిన హామీలు నెరవేర్చాలని

# ప్రజావాణిలో వినతి



కంటేశ్వర్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద మైనార్టీకు ప్రభుత్వము ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నందున వెంటనే అర్హులైన నిరుపేదలస్తులకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించాలని నిజామాబాద్ పట్టణ సారంగాపూర్ 13వ డివిజన్ బీఆర్ఎస్ ఇంచార్జి మహమ్మద్ అక్బర్ నమాజుద్దీన్ డిమాండ్ చేశారు. ప్రజావాణిలో కలెక్టర్కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల సమయంలో నూతనముగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము మైనార్టీలకు ఆర్థికముగా చాల విధాలుగా ఆదుకొంటామని హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొన్నప్పటికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు అని అన్నారు. రాజీవ్ వికాస్ పథకం ద్వారా బ్యాంకు సబ్సిడీ లోన్స్ మైనార్టీలకు ఇస్తామని ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకొమ్మని చెప్పి ఇప్పటి వరకు ఆ పథకము అమలు చేయలేదని, పోస్ట్ మ్యాట్రిక్, ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్లు పెండింగ్లోఉన్నాయని, వెంటనే విడుదుల చేయాలని డిమాండ్ చేశారు. రూ.50వేలు వితంతువులకు ఆర్థిక సహాయం ఇస్తామని ఆన్లైన్ అప్లికేషన్ అర్హుల నుండి తీసుకొన్నారని, కానీ ఇప్పటి వరకు వారికి డబ్బులు ఇవ్వలేదని, కావున వెంటనే విడుదల చేయాలి అని అన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఇమాం, మౌజన్లకు నెలసరి హానరోరియం డబ్బులను పెంచి ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు పెంచి ఇవ్వలేదని కాబట్టి ప్రభుత్వ మైనారిటీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మంజీరాలో

# ఇసుక మేటలు

- తరలించేందుకు రహదారి ఏర్పాటు
- అచ్చంపేట మాగి గ్రామస్తుల మధ్య పంచాయితీ
- దారి నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

నిజాంసాగర్, నవంబర్ 10(ప్రజాజ్యోతి) : నిజాంసాగర్ ప్రాజెక్టుకు మూడు నెలలపాటు భారీగా వరద వచ్చింది. దీంతో అధికారులు ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా మంజీరాలోకి నీటిని విడుదల చేశారు. మంజీరా పరీవాహక ప్రాంతంలోని అచ్చంపేట, మాగి, గోర్గల్, ఆరేపల్లి, బ్రాహ్మణపల్లి, మర్పల్లి, లింగంపల్లి తదితర గ్రామాల శివారులో పెద్ద ఎత్తున ఇసుక మేటలు వేసింది. మంజీరాలో వేసిన ఇసుక మేటలను తరలించేందుకు మాగి గ్రామానికి చెందిన కొందరు సోమవారం జేసీబీ సహాయంతో పెద్ద పైపులు వేసి, మట్టిని పోస్తూ ఇరువైపులా ట్రాక్టర్లు వెళ్లేలా దారి ఏర్పాటు చేసే పనులు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట గ్రామస్తులు తమ శివారులో దారి ఏర్పాటు చేస్తున్నారంటూ అడ్డుకున్నారు. ఆ ప్రాంతం తమది అంటే తమదంటూ వాగ్వాదానికి దిగి.. విషయాన్ని తహసీల్దార్కు చేరవేశారు. వెంటనే తహసీల్దార్ భిక్షపతి ఘటనా స్థలానికి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను పంపించారు. దారి ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని పరిశీలించిన గ్రామ పరిపాలన అధికారి సంగమేశ్వర్రెడ్డి.. అది ఇరుగ్రామాల సంది కట్టుగా గుర్తించారు. విషయాన్ని తహసీల్దార్కు తెలిపారు. దీంతో తహసీల్దార్ విషయాన్ని పోలీసులకు అందించి.. పనులు నిలిపివేయించారు.



## వివాహ విందుకు హాజరైన నాయకులు

భిక్కనూరు నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి తనయుని వివాహ విందుకు హాజరైన జిల్లా సహకార కోపరేటివ్ డైరెక్టర్ కిష్టా గౌడ్, చైర్మన్ సూరం కిష్టయ్య డైరెక్టర్ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి, పెద్ద మల్లారెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ రాజా గౌడ్, మాజీ చైర్మన్ సూరం కిష్టయ్య తదితరులు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## మార్క్ ఫెడ్ డీఎం గా శశిధర్ రెడ్డి

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : వ్యవసాయ శాఖలో ఏడిఏ గా పనిచేస్తూ డిప్యూటేశన్ పై కామారెడ్డి జిల్లా లో డిఎం మార్క్‌ఫెడ్ గా శశిధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు.



### రాజంపేట ఇండియన్ ఆయిల్ బంక్‌లో
## కల్తీ డీజిల్ విక్రయాలపై ఆరోపణలు

రాజంపేట, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో కల్తీ డీజిల్ విక్రయిస్తున్నారని వాహనదారులు ఆరోపించారు. లింగాయపల్లి గ్రామానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ తన ఆటోలో డీజిల్ పోయించుకున్న కొద్దిసేపటికే ఆటో మొరాయించడంతో అనుమానం వ్యక్తం చేశాడు. తరువాత మెకానిక్‌కి చూపించగా "డీజిల్‌లో కల్తీ పదార్థాలు ఉన్నందువల్ల ఇంజిన్‌కు నష్టం జరిగింది" అని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో వాహనదారులు బంక్ వద్ద ఆందోళన వ్యక్తం చేసి, అధికారుల తక్షణ చర్య కోరారు. ఈ విషయం పై ఆయిల్ కంపెనీ అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## మద్యం దుకాణాన్ని గ్రామానికి దూరంగా తరలించాలి

*** ప్రజావాణిలో పిర్యాదు చేసిన గ్రామస్థులు...**



నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోగల మద్యం దుకాణాన్ని గ్రామానికి దూరంగా తరలించాలని సోమవారం ప్రజావాణిలో తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుభాష్ చంద్ర బోస్ కాలనీలోని, ఇండ్ల మధ్యలో కొనసాగుతున్న మద్యం దుకాణంలో మద్యం సేవించి నివాస గృహాల సమీపంలో మూత్ర విసర్జన చేస్తుండడంతో వాసనతో రోగాల భారిన పడుతున్నామని ,కాలనీ మహిళలు సాయంత్రం వేళ పొలం పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్నసమయంలో అలాగే పాఠశాల విద్యార్థులకు మద్యం ప్రియులు దారి ఇవ్వకుండా ఇబ్బందులు కలుగజేస్తున్నారని పేర్కొన్నారు. కొందరు మద్యం సేవించి మతితప్పి ఇండ్ల సమీపంలోనే నిద్రిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందువల్ల అట్టి మద్యం దుకాణాన్ని తొలగించి గ్రామానికి దూరంగా తరలించాలి కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

### నేమ్లీ ప్రాథమిక పాఠశాలలోని
## విద్యార్థులకు డెస్క్ బెంచీలు అందించాలి

**: మావురం శ్రీకాంత్**



బాన్సువాడ, ఆర్ సి నవంబర్10 (ప్రజా జ్యోతి) : బాన్స్వాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని నేమ్లీ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు డెస్క్ బెంచీలు అందించాలని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ సలహాదరు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ మాట్లాడుతూ జూన్ మాసం నుండి ఇప్పటి వరకు పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాలలో దాదాపు 90 మంది విద్యార్థులు ఉన్నారు..సంఖ్యకు సరిపడా బెంచీలు తక్షణమే అందించాలని ఎందుకంటే ఇప్పుడు అసలే చలికాలం మొదలయింది. చలి తీవ్రత కూడా ఎక్కువ కావడం జరిగింది. విద్యార్థులు పాఠశాలకు వచ్చి నేలపై కూర్చుని విద్యను అభ్యసిస్తున్నారు. దాని వల్ల కాళ్లకు తీమూర్లు వస్తున్నాయని విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనీ తక్షణమే నేమ్లీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బెంచీలు అందేవిధంగా శాసనసభ్యులు చొరవ చూపాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి పోచారం సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విగ్నేష్, రాజు పాల్గొన్నారు.

## రాజంపేట పోలీస్‌స్టేషన్‌పై ఎస్పీ రాజేష్ చంద్ర ఆకస్మిక తనిఖీ

రాజంపేట, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సోమవారం రాజంపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా రోల్‌కాల్ పరిశీలించి, సిబ్బంది హాజరు, క్రమశిక్షణ, సమయపాలనపై సూచనలు ఇచ్చారు. ప్రతి పోలీసు సిబ్బంది శుభ్రమైన యూనిఫారం ధరించి వృత్తిగౌరవం కాపాడాలని



ఆయన ఆదేశించారు. ఎస్పీ తమ సూచనలు సిబ్బందికి సమర్థవంతంగా చేరుతున్నాయా లేదా అన్న విషయాన్ని స్వయంగా తెలుసుకున్నారు. జిల్లాలో ఇటీవల జరుగుతున్న ఆస్థి సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఇలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ, సిబ్బందికి ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, బిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్, రాజంపేట ఎస్ఐ రాజు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్ ఎన్నికల ఫలితాల విడుదల

* అత్యధిక తరగతులలో ఆపిల్ పార్టీ విజయం
* స్కూల్ లీడర్ గా విజయ్ ఎంపిక




సదాశివనగర్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : సదాశివనగర్ మండలం పద్మాజివాడి ఎక్స్ రోడ్ లో గల శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్ లో విద్యార్థులకు నిర్వహించిన ఎన్నికల ఫలితాలను ప్రకటించామని పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ యోసెఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ గెలిచిన అభ్యర్థులకు సలహాలు, సూచనలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. 9తరగతులను నియోజకవర్గాలుగా విభజించి వారికి పార్టీ గుర్తులు కేటాయించారు. అందులో ఆరు తరగతులలో ఆపిల్ పార్టీ విజయం సాధించగా, రెండు తరగతులలో బనానా పార్టీ విజయం సాధించింది. ఒక తరగతిలో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. అత్యధిక తరగతులలో విజయం సాధించిన ఆపిల్ పార్టీ లీడర్ పదవ తరగతి కి చెందిన విజయ్ ని స్కూల్ లీడర్ గా ఎంపిక చేశారు. గెలిచిన అభ్యర్థులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి

# జైలు శిక్ష మరియు జరిమాన

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపినటువంటి 24 మందిని సోమవారం రోజున స్థానిక కోర్టు యందు హాజరుపరచగా అందులో ఇద్దరు వ్యక్తులు బాలకృష్ణ మరియు తిరుపతి రెడ్డికి ఒక్కరోజు చొప్పున జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా అదే విధంగా మిగిలిన 22 మందికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించినది. కావున కామారెడ్డి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరిగి తమ యొక్క విలువైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల యొక్క ప్రాణాలను పోగొట్టుచున్నారు కావున ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారికి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి కౌన్సిలింగ్ ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# షీటీంపై విద్యార్థులకు అవగాహన

ఎల్లారెడ్డి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డి మండలంలోని మాచపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం షీటీంపై షీటీం కానిస్టేబుల్ శ్రీశైలం, సుప్రజా విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోకాని ఇతర ప్రాంతాల్లో గాని మహిళల పట్ల, బాలికల పట్ల ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రయాణ సమయంలో టీ షేప్ యాప్‌ను ఉపయోగించాలన్నారు. సమాజంలో ఎక్కువగా తెలిసినవారితోనే ఎక్కువగా వేధింపులకు గురవు తున్నారని అలాంటి సమయంలో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైం జరిగినప్పుడు 1930 ఫిర్యాదు సమాచారం అందించాలని ఇతర ఇబ్బందులు కలిగినప్పుడు వందకు డయల్ చేయాలని, మహిళల రక్షణ కోసం 8712686094 సమచారం అందిస్తే బాధితులకు అండగా ఉండి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలను

# తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన

బీబీపేట్ మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 10 : బీబీపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల ఆదేశాలనుసారం స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీబీపేటను సందర్శించడం జరిగింది .అడ్మిషన్స్, అకడమిక్స్ నిర్వహణ, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల ప్రగతి గురించి తనిఖీ చేశారు. కళాశాల అభివృద్ధి, రాబోయే వార్షిక పరీక్షలలో విద్యార్థుల ఫలితాల పెంపుదల గురించి కాలేజీ అధ్యాపకులకు సూచనలు చేశారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, అధ్యాపకులు అఖిల్, శ్రీకాంత్, సురేందర్, సత్యనారాయణ, వెంకటస్వామి, నరేష్, రాము, లక్ష్మణ రావులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

* మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి



నాగిరెడ్డిపేట్ ,అక్టోబర్ 10(ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని హైదరాబాద్ లోని వ్యవసాయ కార్యాలయంలో అదనపు వ్యవసాయ సంచాలకులు నర్సింహా రావు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ని నాగిరెడ్డి పెట మండలంలో ప్రధానంగా వరి,పంట రైతులు పండిస్తారని,రైతులు ఆరుగాలం కష్టించి పండించిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తారు. దాన్యాన్ని పూర్తి స్థాయిలో ఎండబెట్టి ప్రభుత్వ నిబంధనల మేరకు 17 శాతానికి లోబడి సుమారు 14.15 శాతం మ్యాచర్ వచ్చిన తర్వాతనే దాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి రైస్ మిల్లులకు పంపుతున్నారు. కానీ అక్కడ రైస్ మిల్ యజమానులు రైతులను ఇబ్బంది చేస్తున్నారు. మ్యాచర్ పేరుతో 17 శాతానికి కన్న ఎక్కువగా 19,20 శాతం వస్తుందని రైతులను మోసం చేస్తూ ప్రతి బస్తాకు 2 కిలోల తరుగు తీసుకుంటూ మోసం చేస్తున్నారని మ్యాచర్ మిషన్లలో రైస్ మిల్ యజమానులు లోపాలు సృష్టించి లారీ నుండి దాన్యం అన్లోడ్ చేయకుండా నిలిపివేస్తున్నారు. ఒక లారీ కి 10 క్వింటాలు తరుగు తీస్తున్నారు. అలాగే తడిసిన దాన్యం, మొలకలు వచ్చిన దాన్యం కూడా ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ఐకెపి కార్యాలయంలో సమీక్షా సమావేశం




గాంధారి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సోమవారం రోజు సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజయ్య, ఆర్ ఎం కిరణ్‌కుమార్, ఏపీఎం ప్రసన్నకుమార్, అసిస్టెంట్ మేనేజర్ నవీన్ పాల్గొన్నారు. సమావేశంలో బ్యాంక్ లింకేజీ, ఎన్‌పీఎ, శ్రీనిధి ఎంపీఎ, సోషల్ మొబిలైజేషన్, నాన్‌ఫామ్, ఫామ్, మార్కెటింగ్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అధికారులు సీసీలతో కలిసి ప్రగతిని సమీక్షిస్తూ, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా సీసీలు రాములు, రాజయ్య, కాంత్‌రెడ్డి, శేఖర్, రమేష్, రాజేశ్వర్, అకౌంటెంట్ సుధాకర్ పాల్గొన్నారు.



## వెంకటాపూర్ లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గాంధారి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పశువైద్యాధికారి వేణు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు చికిత్సలు అందించి, ఉచితంగా మందులను అందజేశారు. పశువుల రోజువారీ సంరక్షణ, పాడి పశువుల ఆహార నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ మట్టారెడ్డి, గోపాలమిత్ర రాములు, ప్రసాద్, గాంధారి మాజీ ఎంపిపి రాధబలరాం తదితరులు పాల్గొన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



## ఎల్ ఓ సి.. అందజేసిన ప్రభుత్వ సలహాదారు

భిక్కనూరు, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : బిక్కనూరు మండలానికి చెందిన నీల రాజేష్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. స్థానిక కాంగ్రెస్ నాయకుల సహాయంతో మెరుగైన వైద్యం కోసం నిమ్స్ వైద్యులతో మాట్లాడిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రభుత్వం నుండి LOC 3,00,000 లా రూపాయల కాపీని రాజేష్ కి అందజేయడం జరిగింది. ప్రభుత్వాన్ని సహాయం అడిగిన వెంటనేస్పందించి వైద్యం కోసం ఎల్ ఓ సి ఇప్పించినందుకు షబ్బీర్ అలికి రాజేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సయ్యద్ నశీర్ అహమ్మద్ కు 'జీవిత సాఫల్య పురస్కారం

: జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
* ఆర్.రాంమ్మూర్తి (ఎంఏ)

కామారెడ్డి, ప్రతినిధి నవంబర్ 10. (ప్రజాజ్యోతి) : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'జాతీయ విద్యా దినోత్సవం' సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఈ 2025 సంవత్సరానికి గాను ప్రదానం చేయనున్న ప్రతిష్టాత్మక 'జీవిత సాఫల్య పురస్కారా'నికి ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత, జర్నలిస్ట్, న్యాయవాది, నిత్యనూతన చారిత్రక పరిశోధకుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ ఎంపిక కావడం హర్షణీయం. ఆయన అవిశ్రాంతంగా సాగిస్తున్న చరిత్ర రచనా కృషికి గుర్తింపుకు గాను ఆయనను ఈ పురస్కారం వరించడం శుభపరిణామం. ఈ నవంబరు 11 నాడు విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తదితర ప్రముఖుల సమక్షంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించనున్నారు. ఈ పురస్కారం క్రింద ఇరవై ఐదు వేల రూపాయలు నగదు మరియు జ్ఞాపికను అందజేసి ఆయనను సత్కరించనున్నారు. సయ్యద్ నశీర్ అహమ్మద్ దేశవ్యాప్తంగా అందరికి సుపరిచితులు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ముఖ్యంగా ఆయన చరిత్ర రచనలో సుప్రసిద్ధులు. ఆయన తెలుగు నేలకి మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా విశిష్ట మేటి చరిత్రకారుడుగా నిలిచి గొప్ప పేరుని సముపార్జించుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం జన సముదాయాలు నిర్వహించిన పాత్రలను ఆయన అనేక వేదికల ద్వారా వ్యక్తీకరిస్తూనే ఉన్నారు. గత మూడు దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్న చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ ఇప్పటివరకు 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించి ప్రపంచవ్యాప్తంగా





అశేష పాఠకుల ఆదరణను విరివిగా చూరగొన్నారు. తన గ్రంథాలను ఆయన ఉర్దూ భాషతో పాటుగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడం మరియు గుజరాతి భాషలలో వెలువరించారు. ఆయనే పుస్తక రచనతో పాటుగానే నిరంతరంగా ఆయా పత్రికలలో అనేకంగా వ్యాసాలు రాస్తూనే ఉన్నారు. సయ్యద్ నశీర్ అహమ్మద్ 2004 నుంచి జర్నలిస్ట్ వృత్తికి స్వస్తి పలికి పూర్తికాలం చారిత్రక పరిశోధనకు అంకితమై కాలగర్భంలో కలగలిసిన నిజాల్ని వెలుగులోకి తీసుకువచ్చి నవ చరిత్రను సృష్టిస్తూనే ఉన్నారు. సయ్యద్ నశీర్ అహమ్మద్ కేవలం చరిత్ర గ్రంథ రచన మరియు ప్రచురణతో సరిపెట్టుకోలేదు. అంతేకాకుండా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పోరాటాలను, స్వాతంత్ర్య సాధనలో వారి పాత్రను ప్రజలకు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థులకు ఉపన్యాసాల ద్వారా మరియు అనేక ఫోటో ఎగ్జిబిషన్ల ద్వారా తెలియజేస్తున్నారు. ఆ రకంగా ఆయన పలు రకాలుగా ప్రచార కార్యక్రమాలను అవిశ్రాంతంగా నిర్వహిస్తూ ప్రజానీకాన్ని చైతన్యవంతులను చేస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న సయ్యద్ నశీర్ అహమ్మద్ తన కుటుంబం, తన సన్నిహితుల ఆర్థిక సహాయ సహకారాలతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాలయాలకు, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరుగానుకగా నేటికిని అందిస్తూనే ఉన్నారు. పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నిటినీ అంతర్జాల మాధ్యమాల ద్వారా అందుబాటులో లభ్యమయేటట్లుగా ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అలాగే ఈ గ్రంథాల పీడీఎఫ్ ఫైళ్ళను సైతం ఆయన ప్రత్యేకంగా తయారు చేయించి కోరిన వారికి అంతర్జాలం ద్వారా వేలాది పాఠకులకు నేటికిని అందిస్తూనే ఉన్నారు. తానే ఒక సైన్యంగా నిరంతరం శ్రమించి మరుగున పడిన చరిత్రని వెలికితీసి శోధించి డాక్టరేట్లను అధిగమించి విశిష్ట పరిశోధనలు చేసిన సయ్యద్ నశీర్ అహమ్మద్ కృషిని నేటి వరకు ఏ ఒక్క విశ్వవిద్యాలయం కూడా గుర్తించకపోవడం కడు విచారకరం. అనేక మంది విద్యావేత్తలు, మేధావులు మరియు ప్రగతిశీలురు ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయాల్సిన అవశ్యకతను అడపాదడపా వెల్లడిస్తూనే ఉన్నారు. ఇకనైననూ విశ్వవిద్యాలయాలు సయ్యద్ నశీర్ అహమ్మద్ కృషిని గుర్తించి ఆయనకు 'గౌరవ డాక్టరేట్ పురస్కారా'న్ని ప్రదానం చేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అంతిమంగా 'సయ్యద్ నశీర్ అహమ్మద్ అంటే చరిత్ర'...'చరిత్ర అంటే సయ్యద్ నశీర్ అహమ్మద్' అని అన్నట్లుగా ఆయన జీవన ప్రస్థానం నిత్యనూతనంగా కొనసాగుతూనే ఉంది. 'ఆయన మరిన్ని చరిత్ర రచనలు వెలుగులోకి తీసుకురావాలి' అని ఆకాంక్షిస్తున్నాను.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన టాస్క్ ఫోర్స్ అధికారులు

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) : నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్నీ సోమవారం రాష్ట్ర టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు సందర్శించి పరిశీలించారు.శుక్రవారం అర్ధరాత్రి



కొనుగోలు కేంద్రంలో అగ్నిప్రమాదం సంభవించడంతో 3500 ఖాళీ ధాన్యం బస్తాలు దగ్ధమవ్వడంతో ఎస్సై భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదం పై విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అగ్నిప్రమాదం ఏదైనా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేదా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా కాల్చివేశార అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కేసును త్వరగా ఛేదించాలని ఎస్సై భార్గవ్ గౌడ్ ను ఆదేశించారు. అనంతరం మండలంలోని మాల్తుమ్మెద , గోపాల్ పెట్,తాండూర్ గ్రామాల్లో గల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో దాన్యం సేకరణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని స్పష్టం చేశారు.మ్యాచర్ విషయంలో 13,14 శాతం ఉంటేనే దాన్యం తూకం వేస్తున్నారని కానీ రైస్ యజమానులు మ్యాచర్ సక్రమంగా లేదని 20 శాతం కన్న ఎక్కువగా మ్యాచర్ వస్తుందని మెలిక పెట్టి కోత పెడుతున్నారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో గల రైస్ మిల్ పేర్లను నమోదు చేసుకొని విచారణ చేస్తామని రైతులకు నష్టం జరగకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు డీఎస్పీ శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ సురేష్. నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ఏపీఎం రాం నారాయణ గౌడ్, సీసీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మహోన్నత మానవతా వాద కవి అందెశ్రీ




ఎల్లారెడ్డి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ మృతికి సోమవారం సంతాపసభ నిర్వహించారు.కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులతో కలిసి డాక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శంకరయ్య మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య బడి మెట్లు ఎక్కకుండానే గొప్ప కవిగా ఎదిగాడని పశువుల కాపరిగా తాపీ మేస్త్రిగా సాధన చేస్తూ గొప్ప పాటలు రచించాడంన్నారు. ఆయన రాసిన జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం అయిందని మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాట మానవత్వానికి ప్రతీక, అంతేగాక తెలంగాణ ఉద్యమంలో ఉర్రూతలూగించిన పాటలు రాసి పాడిన వాగ్గేయకారుడు అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ తో తనకున్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకుని, అందెశ్రీని కోల్పోవడం తెలంగాణా సాహితి లోకానికి తీరని లోటు.తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోటాది ప్రజల గొంతుకై నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివ కుమార్, నాగనీక, అరుణ్ కుమార్, ప్రభాకర్ రావు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు చంద్ర కాంత్, రాణి మేడం, అధ్యాపకులు డాక్టర్ గంగారెడ్డి డాక్టర్ సిద్దు రాజు, కృష్ణ ప్రసాద్, డాక్టర్ గోదావరి, సంతోష్,సురేష్ రెడ్డి, సంగీత, కీర్తి స్వప్న, కిరణ్ కుమార్, దశరథ్, మహమూద్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికుడు గుండెపోటుతో మృతి

మాచారెడ్డి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : మాచారెడ్డి మండలం గాజ్యనాయక్ తండ చౌరస్తా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు ఘన్పూర్ ఎం. గ్రామానికి చెందిన గంగయ్య గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు అతని అంత్యక్రియల కోసం వ్యాపారస్తుల దగ్గర చందాలు 21000. రూపాయలు చేసి అంత్యక్రియలు నిర్వహించారు. మరియు రెండు క్వింటాళ్ల బియ్యం సేకరించి బాధిత కుటుంబాన్ని కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎజాజ్, మల్లేష్ గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ సతీష్, వాటర్ మెన్ మోహన్ జిపి డ్రైవర్ నరేష్ సిబ్బంది గంగయ్య, బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది.




## రేనిన్ డయగ్నోస్టిక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఇందల్వాయి, నవంబర్ 10,( ప్రజా జ్యోతి న్యూస్ ): ఇందల్వాయి మండల కేంద్రంలోని రేనిన్ డయాగ్నొస్టిక్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఇందూరు బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి చింతల కిషన్ రక్తదాన శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడం గొప్ప కార్యచరణని రేనిన్ డయాగ్నొస్టిక్ నేటికీ సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని దాదాపు స్వచ్ఛందంగా 21 మంది యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నాట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, రేవంత్, సుభాష్, గౌతమ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, డాక్టర్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాలభైరవ స్వామి ఆలయంలో లక్షదీపార్చన

రామారెడ్డి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో ప్రత్యక్షంగా వెలసిన దక్షిణ కాశీగా పిలవబడుతున్న మహా పుణ్యక్షేత్రం దక్షిణ భారతదేశంలోని ఏకైక పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయం, ఈ యొక్క ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా మూడవ రోజులో భాగంగా సోమవారం లక్ష దీపార్చన కార్యక్రమాన్ని సాయంత్రం బైరి నాగరాణి విటల్, సాత్విక్, చైతన్య, శ్రీవల్లి, శ్రీమతి శ్రీ బైరి నీలిమ





మధుసూదన్, ఆర్యన్, ఆకృతి, బూర బాలమల్లు, బూర శ్రీ విష్ణు, వీరితోపాటు ఆలయ కార్యనిర్వాహణ అధికారి సతీ సమేతంగా వారి దంపతుల సమక్షంలో లక్ష దీపాల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి స్వామివారికి పూజా కార్యక్రమాలతో పాటు, ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రమిదలను వివిధ అలంకార రూపంలో ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా లక్షద్వీపాలను వెలిగించి తమ ముక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశి కృష్ణ శర్మ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు,భారత్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి



నిజామాబాద్ రూరల్: నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం గడ్కోలు లో సోమవారం తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు తాళ్ల నర్సాగౌడ్ మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం కళ్ళు తీయడానికి వెళ్లి ఇంటికి రాకపోవడంతో భార్య వెతకగా ఎక్కడ కనిపించలేదు తోటి గీత కార్మికులు సాయంత్రం కళ్ళు తీయడానికి వెళ్లి చూడగా తాటి చెట్టు కింద విగతాజీవిగా పడి ఉన్నాడు మృతునికి ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.



# అదుపుతప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తా

కమ్మర్ పల్లి, నవంబర్ 10, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండలం హసకోత్తూరు గ్రామ విఆర్ ఏ తమ విధి నిర్వాహణలో భాగంగా సోమవారం రోజున గ్రామ బస్టాండ్ వద్ద విధులు నిర్వర్తిస్తుండగా, భీంగల్ వైపు నుండి కమ్మర్పల్లి దిశగా వెళ్తున్న ట్రాక్టర్ నం. టీ ఎస్ 16 యూబి 8863 (బ్లూ రంగు తాటిపత్రి కప్పుతో ఉన్న ట్రాలీ) ను గమనించారు. వాహనం పట్ల అనుమానం రావడంతో వెంట వెంటనే వెంబడించి హసకోత్తూరు గ్రామంలోని గురడికాపు స్మశాన వాటిక వద్ద ఆ ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్‌ను ప్రశ్నించారు. విచారణలో డ్రైవర్ తన పేరు పల్లపు సాయికుమార్ అక్లూరు గ్రామం, అని తెలిపాడు. ట్రాక్టర్ యజమాని వేముల భాస్కర్ భీంగల్ తన ఆదేశాల మేరకు భీంగల్ మండలం కుప్కాల్ గ్రామంలోని ఒర్రె నుండి ఇసుకను నింపుకొని కమ్మర్పల్లి మాధవ్ మేస్త్రికి అమ్మడానికి తీసుకువస్తున్నానని తెలిపాడు. వారికి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తేలడంతో, వీఆర్ఏ ఈ విషయాన్ని తమ అధికారి అయిన ఆర్ఐ కి తెలియజేశారు. వారి ఆదేశాల మేరకు ట్రాక్టర్‌ను కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ కు అప్పగించేందుకు ప్రయత్నిస్తుండగా, డ్రైవర్ సాయికుమార్ ట్రాక్టర్‌ను తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేశాడుమార్గమధ్యంలో కమ్మర్పల్లి బైపాస్ వద్ద బీడీ కంపెనీ దగ్గర, వాహనాన్ని అతి వేగంగా మరియు అజాగ్రత్తగా నడపడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. అదృష్టవశాత్తు డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనలో డ్రైవర్ మరియు ట్రాక్టర్ యజమాని ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే ప్రయత్నం చేసినందుకు, సంబంధితులపై కేసు నమోదు చేసిచర్యలు తీసుకుంటామని ఎస్ ఐ అనిల్ రెడ్డీ తెలిపారు.

## పోలీస్ ప్రజావాణిలో
# 16 ఫిర్యాదుల స్వీకరణ



పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య

నిజామాబాద్ రూరల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : నిజామాబాదు పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# మాయమైపోతున్నడమ్మా... అందెశ్రీ

ఇందల్వాయి. (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 10 : ఇందల్వాయి వై మండల కేంద్రంలోని వైద్యులు శంకర్ మాట్లాడుతూ ప్రముఖ రచయిత, తెలంగాణా రాష్ట్ర గీతం రచయిత,అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని జిల్లా తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు యెనుగందుల శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉదయం ఇంట్లో కుప్పకూలిన అందెశ్రీ గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందిన విషయం విధితమే.. 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించిన అందేశ్రీ జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర




పోషించిన అందెశ్రీ ఇటీవల రూ.కోటి పురస్కారం అందించిన ప్రభుత్వం. అందెశ్రీ అసలు పేరుఅందెఎల్లయ్య కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట 2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారం,అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్,2015లో దాశరథి సాహితీ పురస్కారం అందుకున్న అందెశ్రీ,2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం 2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం,2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం,లోక్ నాయక్ పురస్కారం అందుకున్నఅందెశ్రీకుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, కుటుంబ సభ్యులందరు ధైర్యంగా మనోనిబ్బరంతో వుండాలని జిల్లా సామాజిక రచయితల సంఘము అధ్యక్షులు యెనుగందుల శంకర్ తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పోలీస్ సిబ్బందిని పరామర్శించిన సిపి

నిజామాబాదు రూరల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన పోలీస్ సిబ్బందిని పరామర్శించిన సిపి. ఆదివారం రాత్రి నిజాంబాద్ లోని సాయి నగర్ టు నుండి బైక్ పై అల్లం భూమయ్య హోంగార్డ్ వారి కూతురు అల్లం మాధురి మహిళా కానిస్టేబుల్ బైకుపై డ్యూటీకి తీసుకొని వెళ్లేటప్పుడు ఎదురుగా బైక్ పై వచ్చి ఢీకొట్టడం జరిగింది. భూమయ్య వారి కూతురు తలకు గాయాలయ్యాయని వారిని హుటాహుటిన ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సోమవారం ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించి ఓ దర్శి ధైర్యం చెప్పిన పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య. అనంతరం వారి ఆరోగ్య వివరాల గురించి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ కు సూచించారు.



# బైక్ పై నుంచి కిందపడి మహిళా మృతి



ఇందల్వాయి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్): ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామానికి చెందిన కనుకంటి సావిత్రి బైక్ పైనుంచి కింద పడి తీవ్రంగా గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సోమవారం కుటుంబీకులు తెలిపారు. ఈ సందర్భంగా గౌరారం గ్రామానికి చెందిన కనకంటి సావిత్రి భర్త సాయి రెడ్డి తో కామారెడ్డి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో దగ్గి శివారు దర్గా వద్ద కండ్లు తిరిగి బైకు వెనుక నుండి పడిపోవడం జరిగినట్లు స్థానికులు తెలిపారు. తలకు తీవ్రమైన గాయం కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకుల సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.